భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

స్వామివారికి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 16: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి బేడా మండపంలో స్వామివారికి నిత్యకల్యాణాన్ని జరిపారు.

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

రామయ్య సన్నిధిలో కలెక్టర్ దంపతులు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని కలెక్టర్ జితేష్ వి పాటిల్ దంపతులు సోమవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. తొలుత అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి గర్భగుడిలో పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఆలయంలోని శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

ఉచిత బస్సుతో ఆటో కార్మికులకు కష్టాలు

మహాసభ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

అశ్వాపురం, సెప్టెంబర్ 16: ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్ర ఆటో, క్యాబ్ కార్మికులకు కష్టాలు మొదలయ్యాయని ఆటో, క్యాబ్ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కంచెర్ల జమలయ్య అన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో కొత్తగూడెంలో జరుగనున్న ఆటో, క్యాబ్ డ్రైవర్ల మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆటో అడ్డాలో మహాసభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేల్పుల మల్లికార్జున్, వేల్పుల మల్లికార్జున్, రాయపూడి రాజేష్, ఏళ్లబోయిన కోటేశ్వరరావు, మేలపుర సురేందర్‌రెడ్డి, పవన్‌సాయి, చిలుకాని శ్రీనివాస్, బోళ్ల రమణయ్య, జెట్టి రమేష్, పదిరి చంద్రయ్య పాల్గొన్నారు.

బొగ్గు రవాణాను కొనసాగించాలని ధర్నా

ఎస్‌వోటు జీఎం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 16: బొగ్గు రవాణాను కొనసాగించాలన్న డిమాండుతో మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయం ఎదురుగా సోమవారం ధర్నా జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేవోసీ నుంచి సీహెచ్‌పీకి బొగ్గు రవాణా నిలిచిపోవడంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులుపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బొగ్గు రవాణాను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎస్‌వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లుకు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఎండి.రాసుద్దీన్, కొక్కు సారంగపాణి, కొండపల్లి శ్రీనివాస్, డి.మోహన్‌రావు, అంజయ్య, నజీర్ పాల్గొన్నారు.

డీ కొత్తగూడెంలో ఆరోగ్య వైద్యశిబిరం

ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 16: మండల పరిధిలోని డి.కొత్తగూడెం గ్రామంలో నర్సాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైద్యులు సుభాష్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో డ్రైడే నిర్వహించి దోమల లార్వాలను గుర్తించి నీటి నిల్వలను తొలగించారు. కార్యక్రమంలో నడికుడి సబ్‌సెంటర్ ఏఎన్ఎం, హెల్త్‌అసిస్టెంట్, హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

'తెలంగాణ విద్రోహ దినం'

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 16: పీడీఎస్‌యూ స్థానిక కార్యాలయంలో సోమవారం 'తెలంగాణ విద్రోహ దినం' సదస్సు జరిగింది. జిల్లా కార్యదర్శి జె.గణేష్, నాయకులు వివేక్, పవన్, సతోష్, నరేష్, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

దుమ్ముగూడెం: వినాయకునికి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు,

పాల్వంచ: శోభాయాత్ర

దమ్మపేట: అన్నదానం

లక్ష్మీదేవిపల్లి: శోభాయాత్రలో మహిళలు

టేకులపల్లి: శోభాయాత్ర

వెళ్లొస్తా..!

'వెళ్లొస్తా'నంటూ అందరికీ బైబై చెబుతూ.. బొజ్జ గణపయ్య వెళ్లిపోయాడు. నవ రాత్రులపాటు పూజ లు అందుకుని, ఉండ్రాళ్లతో బొజ్జ నింపుకుని, భక్తులందరికీ దీవెనలు అందించి, ఠీవిగా ఊరేగుతూ, గంగమ్మ గర్భంలోకి చేరుకున్నాడు. గణపయ్యను ఘనంగా సాగనంపేందుకు భక్తు లు పోటీ పడ్డారు. కోలాటాలు, నృత్యాలు, భక్తి పాటలు.. ఇలా ఆద్యంతం సందడి సందడితో సాగనంపారు. 'మళ్లీ రావయ్యా.. మమ్ము దీవించయ్యా..' అని భక్తిప్రపత్తులతో ప్రార్థిస్తూ, నిండు మనసుతో వీడ్కోలు పలికారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. శోభయాత్రలో కోలాటనృత్యాలు ఆకర్షణగా నిలిచారు.

- నమస్తే నెట్‌వర్క్

జూలూరుపాడు: శోభాయాత్ర

అశ్వారావుపేట టౌన్: భక్తుల కోలాహలం

ఆళ్లపల్లి: శోభాయాత్రలో భక్తులు

మణుగూరు టౌన్: శోభాయాత్ర

సారపాక: హోమం నిర్వహిస్తున్న అర్చకులు

చుంచుపల్లి: భక్తుల పూజలు

పాల్వంచ రూరల్: బాలికల నృత్యాలు

జూలూరుపాడు: అన్నదానం

పాల్వంచ: చిన్నారుల సందడి

అన్నపురెడ్డిపల్లి: శోభాయాత్ర

పాల్వంచ: శోభాయాత్ర

టేకులపల్లి: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోరం,

అశ్వారావుపేట రూరల్: లడ్డూ దక్కించుకున్న దంపతులు,

సారపాక: అన్నదానం

అశ్వారావుపేట టౌన్: అన్నదానం

పాల్వంచ: చిన్నారుల సందడి

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

టేకులపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న కోరం కనకయ్య

అశ్వారావుపేట టౌన్: క్షవర వృత్తిదారులు

చండ్రుగొండ: జెండా ఆవిష్కరిస్తున్న హుస్సేన్

టేకులపల్లి, సెప్టెంబర్ 16: నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని గోలియాతండా గ్రామంలో సోమవారం నాయీబ్రాహ్మణ దినోత్సవంలో నాయీబ్రాహ్మణ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు మావూనూరి రమేష్, కోరం సురేందర్, ఇస్లావత్ రెడ్యా, బోడ మంగీలాల్, గుడిపూడి కృష్ణార్జునరావు, వెంకన్న, వీరూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్..

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 16: అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 16: స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా సంఘం పతాకాన్ని నాయకుడు లింగిశెట్టి వెంకటేశ్వరావు ఆవిష్కరించారు. బాధ్యులు దేవరకొండ త్రినాథ్, ఎం.లక్ష్మణరావు, ఎల్.కుమారస్వామి, ఎల్.ప్రసాద్, ఎర మేష్, డి సాయి, ఎం రాంబాబు, ఏ బ్రహ్మేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, సెప్టెంబర్ 16: స్థానిక ప్రధాన సెంటర్‌లో నాయీబ్రాహ్మణ సంఘం జెండాను మండల అధ్యక్షుడు కడియాల హుస్సేన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు దడిగల మల్లేష్, కడియాల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, అప్పారావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు, సెప్టెంబర్ 16: స్థానిక ఏవీఆర్ పంక్షన్ హాల్‌లో జరిగిన నాయీబ్రాహ్మణ సంఘం సమావేశం.. మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షుడిగా కడియాల శ్రీను, కార్యదర్శిగా పెద్దారపు కృష్ణార్జున్‌రావు, గౌరవాధ్యక్షుడిగా కడియాల ఆనందరావు, గౌరవ సలహాదారుగా శేషాద్రి లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాడుగుల నరేష్, మరికొందరు సభ్యులుగా ఎన్నికయ్యారు.

పాల్వంచలో..

పాల్వంచ, సెప్టెంబర్ 16: స్థానిక బీసీ అసోసియేషన్ హాల్‌లో జరిగిన నాయీబ్రాహ్మణ సంఘం సమావేశంలో ధన్వంతరి చిత్రపటానికి జిల్లా గౌరవాధ్యక్షుడు కొమరవెల్లి రవీందర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ముందుగా, జెండా ఎగురవేశారు. నాయకులు జంపాల వెంకన్న, ఉదయ్‌కుమార్, హరికృష్ణ, బాలకృష్ణ, ఉప్పెర్ల పుల్లారావు, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లపల్లిలో..

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 16: నాయీ బ్రహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు తులం ముత్తిలింగం అన్నారు. నాయి బ్రహ్మణుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం ఆయన జెండా ఆవిష్కరించారు. మైలవరపు కేశవరావు, తులం వెంకటేశ్వర్లు, నీలికొండ కోటేష్, తులం శ్రీనివాస్, తులం నాగరాజు పాల్గొన్నారు.

అశ్వాపురంలో..

అశ్వాపురం, సెప్టెంబర్ 16: మండల నాయీబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో ప్రపంచ నాయీ బ్రాహ్మణ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని మమతా బ్రదర్స్ హెయిర్ సెలూన్ షాపు వద్ద సోమవారం నిర్వహించారు. తొలుత జెండాను ఆవిష్కరించారు. కార్య క్రమంలో అరసవల్లి వెంకటేశ్వరరావు, మాడుగుల సమ్మ య్య, వెంకటరమణ, లింగంపల్లి నాగేశ్వరరావు, తాటిపాముల ఐలయ్య, వెంకటప్పయ్య, కొండయ్య, వెంకటేశ్వర్లు, చిన్న పాపారావు, లక్ష్మణరావు, సీతారాములు, పుల్లారావు, ప్రదీప్, భద్రయ్య, సురేష్, శ్రీకాంత్, సాయి, ప్రసాద్, సాంబశివరావు, సోమయ్య, ఈశ్వరమ్మ, ఆదిలక్ష్మి, సుజాత, ధనలక్ష్మి, స్వరూపరాణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

సారపాకలో..

సారపాక, సెప్టెంబర్ 16: ప్రభుత్వం క్షౌర వృత్తిదారులను ఆదుకోవాలని సంఘం మండల అధ్యక్షుడు ఉప్పెర్ల సీతారాములు డిమాండ్ చేశారు. సోమవారం సారపాక సెంటర్‌లో క్షౌర వృత్తిదారుల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల ఫెడరేషన్‌కు నిధులు కేటాయించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్లస్థలాలు వర్తింపజేయాలన్నారు. ఎం.నర్సింహారావు, ఉప్పెర్ల అప్పారావు, ఆడిగల నాగేశ్వరరావు, రమణయ్య, బాజీ, కొండలు, నాగయ్య, శరత్, జిడుగు నాగేశ్వరరావు, సురేష్, వాసు, వి.శ్రీను, నవీన్ పాల్గొన్నారు.

ఆళ్లపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న సంఘ సభ్యులు

అశ్వాపురం: నాయీ బ్రాహ్మణ సంఘం బాధ్యులు

సారపాక: క్షౌరవృత్తిదారుల సంఘం బాధ్యులు

పాలు, పండ్లు పంపిణీ

పండ్లు పంపిణీ చేస్తున్న ముస్లింలు

పాల్వంచ, సెప్టెంబర్ 16: మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ముస్లిం యువకులు సోమవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో ముస్లింలు నడుచుకోవాలని సూచించారు. మాజీద్ ఖురేషి, కలీం, గౌస్ పాషా, ముజహర్, అష్జల్, బాబా పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లలో లోపాలు ఉండొద్దు..

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు గోదావరి వద్దకు వెళ్తున్న కలెక్టర్, నిమజ్జనాలను పరిశీలిస్తున్న కలెక్టర్

బూర్గంపహాడ్ (భద్రాచలం), సెప్టెంబర్ 16 : భద్రాచలం గోదావరి తీరంలో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా దగ్గరుండి చూసుకోవాలని భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గోదావరి వద్ద నిమజ్జన ఏర్పాట్లను సోమవారం రాత్రి పరిశీలించిన కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. సీఆర్‌పీఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ క్రేన్లను పరిశీలించారు. వాహనాల పైనుంచి గణపతి విగ్రహాలను లాంచీ వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేసే ప్రక్రియను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. నిమజ్జనం తర్వాత భక్తులు స్నానాలు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక షవర్, ఇతర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 530 విగ్రహాలు భద్రాద్రికి తరలిరావడంతో ఏర్పాట్లపై ఆరా తీశారు. మంగళ, బుధవారాల్లో వేలాదిగా వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలిపచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆయన వెంట ఏఎస్పీ అంకిత్‌కుమార్, ఆర్డీవో దామోదర్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఈవో శ్రీనివాసరావు, సేవ్ భద్రాద్రి అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్, ఎస్సైలు, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

డెంగ్యూ జ్వరంతో యువతి మృతి

వరప్రద (ఫైల్)

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 16: డెంగీ జ్వరంతో యువతి మృతిచెందిన ఘటన మండలంలోని తూరుబాకలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మోతుకూరి రాజశేఖర్, ఏసుమణి దంపతుల కుమార్తె వరప్రద (20) వారం రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. కుటుంబసభ్యులు భద్రాచలంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లగా డెంగీగా నిర్ధారించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించాలని సూచించారు. దీంతో ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందింది. వరప్రదకు ఇటీవల పెళ్లి నిశ్చయం కావడంతోపాటు డిసెంబర్‌లో వివాహం ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వరప్రద మృతితో తల్లిదండ్రులతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

లారీ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 16: ట్రాక్టర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొంది. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ములకలపల్లి మండలం మంగలగుట్ట గ్రామం నుంచి వేప పుల్ల లోడ్‌తో అశ్వారావుపేటకు ట్రాక్టర్ వెళ్తున్నది. నారంవారిగూడెం కాలనీ సమీపంలోని రామచంద్రపురం క్రాస్ రోడ్డు వద్ద ఈ ట్రాక్టర్‌ను వెనుక నుంచి, బియ్యం కాకినాడ వెళ్తున్న లారీ ఢీకొంది. ట్రాక్టర్‌పై ఉన్న అశ్వారావుపేటకు చెందిన పి.శ్రీరామ్మూర్తికి కాలు విరిగింది. టి.రాములు, వెంకటేశ్వరావు తీవ్రంగా గాయపడ్డారు. ఖమ్మం ఆస్పత్రిలో శ్రీరామ్మూర్తి, అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలలో రాములు, వెంకటేశ్వరరావు చికిత్స పొందుతున్నారు. కేసును ఎస్సై శివరామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

కుంగిన చెరువు కట్ట

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 16: ఇటీవలి వర్షాలు–వరదలకు మండలంలోని రాముడు చెరువు కట్ట తూర్పు భాగంలో కుంగింది. ఈ చెరువు ఆయకట్టు కింద సుమారు 600ఎకరాల సాగు భూమి ఉంది. రైతులు తమ పొలాలకు ఈ కట్టపై నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. సుమారు 30 అడుగుల మేర కుంగిందని, మళ్లీ భారీ వర్షాలు పడితే కట్ట తెగుతుందని, అదే జరిగితే తమ భూముల్లోని పంటలు దెబ్బతింటాయని రైతులు భయాందోళన చెందుతున్నారు. దీనిని ఐబీ డీఈ కృష్ణ శంకర్ దృష్టికి 'నమస్తే' తీసుకెళ్లింది. చెరువు కట్టను పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

నేడు కంటి వైద్య శిబిరం

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 16: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దమ్మపేటలోని విజన్ సెంటర్‌లో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్యాంప్ చైర్మన్ దారా యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్, రేషన్ కార్డుల్లో ఏదో ఒకటిని తీసుకురావాలని పేర్కొన్నారు. ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు డాక్టర్ రవిచంద్ర వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు.

19న ఐద్వా జిల్లా మహాసభ

జూలూరుపాడు, సెప్టెంబర్ 16: ఐద్వా జిల్లా మహాసభ ఈ నెల 19న భద్రాచలంలో జరుగుతుందని జిల్లా సహాయ కార్యదర్శి సందకూరి లక్ష్మి చెప్పారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో సోమవారం అసోసియేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సమస్యలు, హక్కుల సాధన తదితరాలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తుందని చెప్పారు. నాయకులు తాటి ఇందిర, కొడెం సరిత, తాటి పద్మ, లక్ష్మి, వెంకటమ్మ పాల్గొన్నారు.

'ఏచూరి'కి నివాళి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 16: సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ సోమవారం స్థానిక నెహ్రూనగర్ మున్సిపల్ పార్క్ వద్ద జరిగింది. మండల కార్యదర్శి అబ్దుల్ నబి తదితరులు నివాళులర్పించారు. నాయకులు మన్యం మోహన్‌రావు, తాళ్ళూరి కృష్ణ, ఆలేటి కిరణ్‌కుమార్, తాండ్ర కాంతమ్మ, ఆర్‌బీజే రాజు, బత్తిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 16: ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక సుందరయ్య స్థూపం వద్ద సీఐటీయూ నాయకులు సోమవారం నిర్వహించారు. పతాకాన్ని జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి ఆవిష్కరించారు. సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా నాయకులు మౌనం పాటించారు. వెంకటేశ్వర్లు (ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో అధ్యక్షుడు), జేయూ చారి, పీఎల్ రావు, నసీరుద్దీన్, వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.